# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించిన నాయకులు, కార్యకర్తలు



బోయినపల్లి: స్తంభంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్యాల, నవంబర్ 2: మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు చొప్పదండి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు, వాటి వల్ల జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, సర్పంచ్ సుదర్శన్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, సహకార సంఘ చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసం శివకుమార్, ఉప సర్పంచ్ పోతురాజు శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు మాజీ ఎంపీటీసీలు, సర్పంచుల మద్దతు

మల్యాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతు ప్రకటించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తైదల శ్రీలత, నాయకులు కందుల మల్లయ్య, ఏనుగు రాజిరెడ్డి, కల్లెం లక్ష్మి–తిరుపతి, గడ్డం రాజేశం, పోచయ్య, మరాఠి గంగారెడ్డి, నేల్ల రాజేశ్వర్‌రెడ్డి, జనగాం శ్రీనివాస్, పందిరి శేఖర్, దూస వెంకన్న, తోడేటి బాబు, కంతం గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

బోయినపల్లి, నవంబర్ 2: చొప్పదండి నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం స్తంభంపల్లి, రామన్నపేట గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని, కాంగ్రెస్ బీజేపీలకు ఓట్లు వేసేందుకు ఆసక్తి చూపడం లేదని చెప్పారు. మూడోసారి సీఎంగా కేసీఆర్ కావడం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కొనుకటి లచ్చిరెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, రామన్నపేట సర్పంచ్ కన్నం మధు, ఎంపీటీసీ అక్కెనపల్లి ఉపేందర్, ఏఎంసీ డైరెక్టర్ కస్తూరి బాపురెడ్డి, గ్రామాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అక్కెనపల్లి కరుణాకర్, చింతలపల్లి వెంకట్‌రెడ్డి, కవంపల్లి రాములు, సంబ లక్ష్మీరాజం, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాసరెడ్డి, కొంకటి మధు, ఈడ్గు స్వామి, ఆరెపల్లి రాజు పాల్గొన్నారు.



మల్యాల: మండల కేంద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## సుంకె రవిశంకర్ గెలుపు కోసం కృషి చేయాలి



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

కొడిమ్యాల, నవంబర్ 2: బీఆర్ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం అన్నారు. మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, లింగాగౌడ్, కొత్తూరి స్వామి, శేఖర్, బైరి వెంకటి, మొగిలిపాలెం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాళ్ల యజమానులతో సమావేశం

రాంనగర్, నవంబర్ 2: కొత్తపల్లి మండలం రేకుర్తి, చింతకుంట గ్రామాల్లోని ఫంక్షన్ హాళ్ల యజమానులతో రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారుల అనుమతి లేకుండా ఆయా పార్టీల సమావేశాల నిర్వహణకు, సామగ్రి నిల్వ చేసుకునేందుకు ఇవ్వవద్దని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు పాటించకుండా రాజకీయ పార్టీలకు సమావేశాల నిర్వహణకు ఇస్తే ఫంక్షన్ హాల్ యజమానిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొత్తపల్లి ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



ఫంక్షన్ హాల్ యజమానితో మాట్లాడుతున్న ఏసీపీ కరుణాకర్‌రావు

## ఓవైసీ ప్రశ్నలకు రాహుల్ సమాధానం చెప్పాలి

కలెక్టరేట్, నవంబర్ 2: తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలనను కోరుతున్న ఎంఐఎంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేస్తున్న ఆరోపణలు వీడి, తమ పార్టీ అధినేత ఓవైసీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి గులాం అహ్మద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. నగరంలోని దారుసలాంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాహుల్ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 2008లో జరిగిన న్యూక్లియర్ డీల్‌లో అప్పటి యూపీఏ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినందుకు తమ పార్టీకి ఇచ్చిన నజరానా ఏంటో చెప్పాలన్నారు. ఉమ్మడి తెలంగాణలో కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంపై అప్పటి ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే, తమ పార్టీ మద్దతిస్తే ఎన్ని డబ్బులిచ్చారో వెల్లడించాలన్నారు. దేశ అధ్యక్ష ఎన్నికల్లో ప్రణబ్‌ముఖర్జీ పోటీ చేస్తే సపోర్టు చేసినందుకు ఏమిచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు అష్టకష్టాలు పడ్డారని, ముస్లింల పరిస్థితి మరీ అధ్వానంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని, మైనార్టీల సంక్షేమం కోసం రెసిడెన్షియల్ విద్యాలయాలు, మైనార్టీ బంధు, మైనార్టీ మహిళలకు రుణాలు, మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని తేల్చి చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ముస్లింలంతా ఎంఐఎం పోటీలో లేని ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి వారి గెలుపు కోసం కృషి చేస్తారని వెల్లడించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనులు నాణ్యతతో చేపట్టాలి

చొప్పదండి, నవంబర్ 2: పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులను నాణ్యతతో చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పట్టణంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, రూ.33 కోట్లతో పట్టణంలో గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ నుంచి నాలుగు కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.



సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్

## పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి



మాట్లాడుతున్న డీఈవో, కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టరేట్, నవంబర్ 2: పోలింగ్ రోజున విధుల్లో ఉండి ఓటు హక్కును వినియోగించుకోలేని ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఆమె అసెంబ్లీ ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలింగ్ విధుల్లో ఉండే వారి వివరాలు సంబంధిత శాఖల అధికారుల ద్వారా స్వీకరించి, రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను గోప్యంగా ఉంచాలని, ఓటు వివరాల కోసం వచ్చే ఫిర్యాదుదారులకు సహకరించాలన్నారు. తక్కువ ఓటు నమోదు శాతం ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటింగ్ శాతం పెంచేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. చెక్‌పోస్టుల్లో పట్టుబడే వస్తువుల వివరాలు ఆయా రిటర్నింగ్ అధికారులకు ముందుగా తెలపాలని, ఆర్వోలు మానిటరింగ్ విభాగాలకు సమాచారం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో చొప్పదండి, మానకొండూర్, కరీంనగర్, హుజూరాబాద్‌ల ఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐకి వినతి



ఆర్ఐకి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి (రామడుగు), నవంబర్ 2: బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తహసీల్ కార్యాలయంలో ఆర్ఐకి గురువారం బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ జూపాక మునీందర్, ఎడవెల్లి మల్లేశం, మార్కెట్ డైరెక్టర్ కొడిమెల రాజేశం, యూత్ మండలాధ్యక్షుడు ఆరెపల్లి ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల కిరణ్, నాయకుడు ఆసంపల్లి ప్రశాంత్ తదితరులు ఉన్నారు

## కలెక్టర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు



కలెక్టర్‌కు పూల మొక్క అందజేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కేశవరెడ్డి

విద్యానగర్, నవంబర్ 2: జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు గురువారం కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్క అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సేవ చేయడంలో రెడ్‌క్రాస్ సొసైటీకి అవసరమైన ప్రభుత్వ సహాయం అందజేస్తామని తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి, కార్యదర్శి ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, కోశాధికారి శ్రీహరిరెడ్డి, సభ్యుడు ఓంకార్, తదితరులున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

కలెక్టరేట్, నవంబర్ 2: సాధారణ ఎన్నికల్లో యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి రవీందర్ సూచించారు. ఎథికల్ ఓటింగ్‌పై గురువారం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఓటరు కార్డు ఆన్‌లైన్‌లో పొందే విధానం, ఓటరు జాబితాలో పేరు చూసుకోవడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీలక్ష్మి, అధ్యాపకులు డా.లావణ్య, సుజాత, డా. అరుణ, స్వీప్ అధికారులు పాల్గొన్నారు.